చారిత్రక కట్టడాలు.. చరిత్రను తెలిపే ఆనవాళ్లు

ఏ ప్రదేశానికైనా గుర్తింపు దక్కుతుందంటే అందుకు కారణం అక్కడ నెలకొన్న చారిత్రక కట్టడాలే. అవి గత చరిత్రను తెలిపే గొప్ప ఆనవాళ్లు కూడా. దక్కన్ ప్రాంతంలో హైదరాబాద్ రాష్ట్రం లేదా హైదరాబాద్ దక్కన్ అనేది హైదరాబాద్ నగరం రాజధానిగా విలసిల్లిన ఓ రాజ్యం లేదా సంస్థానం. ఇక్కడ గుర్తింపు పొందిన అనేక కట్టడాలున్నాయి. దేశం బ్రిటిష్ పాలనలో ఉన్నప్పుడు హైదరాబాద్ సంస్థానం పరిధిలో నిర్మించిన వివిధ కట్టడాల చరిత్రను ఈ వ్యాసం మీ ముందుంచుతుంది.

బ్రిటిష్ హయాంలో హైదరాబాద్ వాస్తుకళ

- సంస్థానం 1948లో భారత యూనియన్‌లో విలీనం కాగా కొంత భాగం ప్రస్తుత మూడు రాష్ట్రాలు తెలంగాణ, కర్ణాటకలోని కల్యాణకర్ణాటక ప్రాంతం, మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతాల మధ్య విభజితమైంది.
- 1724 నుంచి 1857 వరకు నిజాం వంశీయులు ఈ రాజ్యాన్ని పరిపాలించగా తొలినాళ్లలో వారు దక్కన్‌లో మొఘల్ సామ్రాజ్య వైస్రాయ్‌గా ఉండేవారు. కాలక్రమంలో హైదరాబాద్ రాజ్యం అనుబంధ కూటమి ఒప్పందం ద్వారా బ్రిటిష్ సార్వభౌమాధికారాన్ని అంగీకరించిన తొలి సంస్థానంగా మారింది. ఈ రాజ్యంలోని ఆనాటి కట్టడాలు ఎక్కువగా ఐరోపా మూలాలతో కూడిన ఇండోసార్సెనిక్ వాస్తు లక్షణాలతో నిర్మితమయ్యాయి. దీని ఫలితంగానే భిన్న శైలి సమ్మేళన (ఫ్యూజన్) వాస్తుకళగా ఈ నిర్మాణ రీతికి ప్రత్యేక ప్రాచుర్యం లభించింది.

కుతుబ్‌షాహీ వాస్తు శైలి

- గోల్కొండ సుల్తానులు లేదా కుతుబ్ షాహీ రాజ వంశీయుల పాలనలో రూపుదిద్దుకున్న ఇండోఇస్లామిక్ వాస్తుకళ విభిన్న శైలినే 'కుతుబ్ షాహీ వాస్తు శిల్పం'గా వ్యవహరిస్తారు. హైదరాబాద్ నగరం, దాని పరిసరాల్లో ఈ శైలిలో నిర్మించిన అనేక భవనాలు కనిపిస్తాయి. ఈ నగర స్థాపనకు ముందు గల గోల్కొండ కోట ఇందుకు తొలి ఉదాహరణ.
- 1591లో హైదరాబాద్ నగరానికి పునాదులు వేసి చార్మినార్ కేంద్ర స్థానంగా దానికి రూపురేఖలు దిద్దిన మహమ్మద్ కులీ కుతబ్‌షా హయాంలో ఈ శైలి అత్యున్నత స్థాయిని అందుకుంది. ఇది బహమనీ సుల్తానులు, ఇతర దక్కన్ సుల్తానుల రాజ్యాల్లోని వాస్తుకళ తరహాలోనే ఉంటుంది. గుల్బర్గా, బీజాపూర్, బీదర్‌లోని వీరి స్మారక చిహ్నాల కట్టడాలను గమనిస్తే ఇది పర్షియన్ వాస్తు శిల్పంతో ఎక్కువగా ప్రభావితమైందని స్పష్టమవుతుంది.

అసఫ్ జాహీ వాస్తు కళ

- బ్రిటిష్ పాలన కాలంలో వలసవాద, స్థానిక శైలుల సమ్మిళిత ప్రభావంతో హైదరాబాద్ సంస్థానంలో వాస్తుశిల్పం గణనీయ మార్పులకు లోనైంది. అసఫ్‌జాహీ రాజ వంశం బ్రిటిష్ పాలకులకు మిత్రపక్షంగా వ్యవహరించింది. అందువల్ల విలాసవంతమైన రాజ భవనాలు, మసీదులు, ప్రభుత్వ భవనాల నిర్మాణంలో అసఫ్ జాహీ శైలి ఎనలేని ప్రాచుర్యం పొందింది. ఈ రాజవంశం 18వ శతాబ్దం చివరి నుంచి 20వ శతాబ్దం మధ్య కాలం దాకా తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించింది. ఈ శైలిలో నిర్మితమైన భారీ ముఖద్వారాలు, విశాలమైన సభా ప్రాంగణాలు, సునిశిత కొయ్య, రాతి చెక్కడాలు విభిన్నంగా ఉంటాయి.

ఇండోసార్సెనిక్ వాస్తు కళ

- బ్రిటిష్ పాలన సమయంలో నాటి ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని ఈ వాస్తుశిల్పం శాసించింది. ఇది ఐరోపా వాస్తుతో భారతీయ ఇస్లామిక్ అంశాలను కలగలిపింది. హైదరాబాద్ హైకోర్టు, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, స్టేట్ సెంట్రల్ లైబ్రరీ వంటివి ఈ శైలికి ఉదాహరణలు.

రాజ సౌధాలు నివాస భవనాలు

- హైదరాబాద్ సంస్థానాన్ని ఏలిన నిజాం రాజులు ఇస్లామిక్, రాజస్తానీ, ఐరోపా వాస్తుకళా నైపుణ్యాలను జోడించి అనేక అద్భుత రాజ సౌధాలు, నివాస భవనాలను నిర్మించారు. చౌమహల్లా ప్యాలెస్, ఫలక్‌నుమా ప్యాలెస్ వంటివి ఈ శైలి భవనాన్ని, సునిశిత నైపుణ్యాన్ని ప్రస్ఫుటం చేస్తాయి.

ప్రభుత్వ భవనాలు

- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రుల నిర్మాణంలో విక్టోరియన్, నియోక్లాసికల్ వాస్తుకళా శైలులను బ్రిటిష్ వలసవాద అధికార యంత్రాంగం వినియోగించింది. ఆ భవనాలన్నీ సాధారణంగా విశాల ప్రాంగణాలు, ఎత్తయిన పైకప్పు, భారీ ముఖద్వారాలతో గంభీరంగా కనిపిస్తాయి. హైదరాబాద్ నగరంలోని శాసనసభా భవనం (ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీ) ఇందుకు నిదర్శనం.

మౌలిక సదుపాయాలు

- హైదరాబాద్ నగరంలో రైల్వే, రహదారులు, వంతెనలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో బ్రిటిష్ పాలకులు కూడా తమవంతు పాత్ర పోషించారు. ఈ కట్టడాల నిర్మాణ శైలి ప్రయోజనం ప్రాతిపదికగా అనుసరించినదే అయినా అది బ్రిటిష్ ఇంజినీరింగ్ సూత్రాల్లో ప్రభావితమైనది కావడం గమనార్హం.

చర్చిలు, మసీదులు

- బ్రిటిష్ కాలంలో గోథిక్, నియో గోథిక్ శైలిని ప్రతిబింబిస్తూ నిర్మించిన చర్చిలు కూడా హైదరాబాద్ వాస్తు శిల్పంలో అంతర్భాగమయ్యాయి. మసీదుల నిర్మాణంలో ఇస్లామిక్ సంప్రదాయ శైలి కొనసాగించగా, కొన్నింటిలో ఇండోసార్సెనిక్ శైలి ప్రభావం కనిపిస్తుంది.
- మొత్తం మీద బ్రిటిష్ పాలనలో వలస రాజ్యాల ఆకాంక్షలు, స్థానిక సాంస్కృతిక వారసత్వం రెండింటినీ ప్రతిబింబించే నిర్మాణ శైలి సమ్మేళనాన్ని హైదరాబాద్ సొంతం చేసుకుంది. ఆ విధంగా నేడు నగర స్వభావాన్ని పట్టి చూపే వాస్తుకళ కలబోతకు సృష్టికర్తగా రూపొందింది. ఈ అంశాన్ని మరింత లోతుగా అర్థం చేసుకునే దిశగా మరికొన్ని కీలక నిర్మాణాలను పరిశీలిద్దాం.

1. బ్రిటిష్ రెసిడెన్సీ

- హైదరాబాద్ సంస్థానంలో జేమ్స్ ఎచిలిస్ కిర్క్‌పాట్రిక్ 'కోఠి రెసిడెన్సీ లేదా బ్రిటిష్ రెసిడెన్సీ లేదా హైదరాబాద్ రెసిడెన్సీ'గా వ్యవహరించే అత్యంత విలాసవంతమైన రాజ భవనాన్ని నిర్మించాడు. ఇతడు 1798-1805 మధ్య కాలంలో హైదరాబాద్ నగరంలో నివసించిన బ్రిటిషర్. ప్రాచీన సంప్రదాయ శైలిలో రూపొందిన విశాలమైన వరండాతో పల్లాయన్ విల్లా శైలిలో ఈ భవనం ఠీవిగా కనిపిస్తుంది. దీనికి 'మద్రాస్ ఇంజినీర్స్' సంస్థ నిపుణుడు లెఫ్టినెంట్ శామ్యూల్ రస్సెల్ రూపకల్పన చేయగా 1803లో నిర్మాణం మొదలైంది. ఇది హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ రాయబారులకు నివాసంగా ఉంది. ప్రస్తుతం ఇది కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో అంతర్భాగంగా ఉంది.

2. గవర్నమెంట్ నిజామియా జనరల్ హాస్పిటల్

- నేడు ప్రభుత్వ యునాని ఆస్పత్రిగా ప్రాచుర్యం పొందింది. ఇక్కడ సాధారణ యునాని వైద్య పద్ధతుల్లో చికిత్స లభిస్తుంది. నిజాం వంశీయుల పాలనలో నిర్మించిన ఈ భవనం సమకాలీన స్వరూపాంశాలతో సంప్రదాయ ఇస్లామిక్ నిర్మాణ సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ వాస్తుశిల్పం ఇస్లామిక్ డిజైన్ సూత్రాలతో ప్రభావితమైంది. తదనుగుణంగా ఇస్లామిక్ కళ వాస్తు నిర్మాణ శైలిలో తోరణాలు, గోపురాలు, సునిశిత అలంకరణలతో కనిపిస్తుంది. ఇది చారిత్రక చార్మినార్ సమీపాన ఉంటుంది. కాగా నిజామియా జనరల్ హాస్పిటల్ 1926లో హైదరాబాద్ చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ హయాంలో నిర్మితమైంది.

3. ఆస్మాన్ ఘర్ ప్యాలెస్

- హైదరాబాద్‌లోని రాజభవనాల్లో ఇదొకటి. ఆస్మాన్ అంటే 'అకాశం' 'ఘర్' అంటే నివాసం. ఎత్తయిన కొండపై నిర్మించింది కావడంతో ఆకాశాన్ని తాకుతున్నట్లు కనిపిస్తుంది. నిజాంల ఆస్థానంలో ఉన్నతాధికారిగా పనిచేసిన నవాబ్ సర్ ఆస్మాన్ జా హయాంలో 19వ శతాబ్దం చివర ఈ భవనం నిర్మితమైంది. ఆ సంపన్న కుటుంబీకుల వ్యాహ్యాళి ప్రదేశంగా 1885లో దీని నిర్మాణం పూర్తయింది.
- నేటి మలక్‌పేట ప్రాంతంలోని కొండపైగల ఈ ప్రదేశం నుంచి హైదరాబాద్ నగర సోయగాలు కనువిందు చేస్తాయి. ఆస్మాన్‌ఘర్ ప్యాలెస్ నిర్మాణం ఐరోపా, పర్షియన్ వాస్తుకళ సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం ఈ సౌధంలో ఒక పాఠశాల నడుస్తోంది.

4. కాచిగూడ రైల్వే స్టేషన్

- నిజాం పాలకుల్లో అసఫ్ జా 7 హయాంలో ఇది 1916లో నిర్మితమైంది. ఆనాటి ''నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే' ప్రధాన కార్యాలయం మాత్రమేగాక హైదరాబాద్ నగరంలోని నాలుగు సెంట్రల్ స్టేటషన్లలో ఒకటి. ప్రసుత్తం భారతీయ రైల్వే దక్షిణమధ్య రైల్వే జోన్ నిర్వహణలో ఉంది. కాచిగూడ రైల్వే స్టేషన్ నిర్మాణంలో ప్రధానంగా ఇండోసార్సెనిక్ మూల సూత్రాల సమ్మేళనం కనిపిస్తుంది.
- సంప్రదాయ భారత వాస్తుశైలిలో సాధారణంగా వాడే ఎర్ర ఇసుకరాయి శాతం ఈ కట్టడంలో అధికంగా కనిపిస్తుంది. సంక్లిష్ట, ఆకర్షణీయ డిజైన్లతో కూడిన ఈ స్టేషన్ పై కప్పు తనదైన సౌందర్యంతో మనసును ఆకట్టుకుంటుంది. పెద్ద సంఖ్యలో ప్రయాణీకులకు వసతి కల్పించగల విశాలమైన ప్లాట్‌ఫారాలతో ఓ ప్రధాన రైల్వే కూడలిగా దీని ప్రాముఖ్యం ప్రస్ఫుటమవుతుంది.

5. తెలంగాణ రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాల

- హైదరాబాద్‌లో ఈ పురావస్తు ప్రదర్శనశాల గల ప్రదేశాన్ని 19వ శతాబ్దారంభంలో పురావస్తు శాస్త్రవేత్త హెన్రీ కౌసెన్స్ కనుగొన్నారు. 1940లో హైదరాబాద్ నిజాం పర్యవేక్షణలో ఇక్కడి మట్టి దిబ్బను తవ్వినప్పుడు లభించిన వస్తువులను ఇక్కడే నిర్మించిన మ్యూజియంలో ఉంచారు.
- హైదరాబాద్ సామ్రాజ్య వారసత్వ పరిరక్షణ ధ్యేయంగా మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ (7వ నిజాం) ఈ ప్రదర్శనశాలకు ''హైదరాబాద్ నగరంలోగల నాలుగు సెంట్రల్ స్టేషన్లలో ఒకటి. ప్రస్తుతం భారతీయ రైల్వే దక్షిణమధ్య రైల్వే జోన్ నిర్వహణలో ఉంది. కాచిగూడా రైల్వేస్టేషన్ నిర్మాణంలో ప్రధానంగా ఇండోసార్సెనిక్, ఐరోపా వాస్తుకళతోపాటు భారతీయ ఇస్లామిక్ మూల సూత్రాల సమ్మేళనం కనిపిస్తుంది. సంప్రదాయభారత వాస్తుశైలిలో సాధారణంగా సంప్రదాయ భారత వాస్తుశైలిలో సాధారణంగా వాడే ఎర్ర ఇసుకరాయి శాతం ఈ కట్టుండంలో అధికంగా కనిపిస్తుంది.
- సంక్లిష్ట, ఆకర్షణీయ డిజైన్లతో కూడిన ఈ స్టేషన్ పైకప్పు తనదైన సౌందర్యంతో మనసు ఆకట్టుకుంటుంది. పెద్ద సంఖ్యలో ప్రయాణీకులకు వసతి కల్పించగల విశాలమైన ప్లాట్‌ఫారాలతో ఓ ప్రధాన రైల్వే కూడలిగా దీని ప్రాముఖ్యం ప్రస్ఫుటమవుతుంది.

6. బెల్లా విస్టా ప్యాలెస్

- హైదరాబాద్ సంస్థానాన్ని ఏలిన నిజాం రాజ భవనం బెల్లా విస్టా ప్యాలెస్ సైఫాబాద్‌లో పచ్చదనంతో నిండిన పదికరాల విశాల ప్రాంగణంలో ఇండోయూరోపియన్ శైలిని ప్రతిబింబించే భవనమిది. హుస్సేన్ సాగర్ సరస్సును, దాని అందమైన పరిసరాలను తలదన్నేలా ఉండటం వల్ల ఫ్రెంచ్ వాస్తుశిల్పి దీనికి 'బెల్లా విస్టా' (సుందర ప్రదేశం) గా నామకరణం చేశాడు.
- హకీమ్‌ఉద్దౌలా బిరుదాంకితుడైన ముస్లేహుద్దీన్ మహ్మద్ (బార్ ఎట్ లా) హైదరాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశాడు. ఆయన 1905లో తన నివాసం కోసం ఈ భవనాన్ని నిర్మించుకున్నారు. ఆ తర్వాత 1914లో ప్లేగు వ్యాధితో కన్నుమూసే దాక అక్కడ నివసించారు. బెల్లా విస్టా ప్యాలెస్ ఐరోపా, ఇండోఇస్లామిక్ నిర్మాణ శైలితో పాటు హైదరాబాద్ సంప్రదాయ ఇస్లామిక్ వాస్తుశిల్పం ప్రభావం కూడా కనిపిస్తుంది. ఈ భవనంలో 1956 నుంచి 'అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా కొనసాగుతుంది.

'యోజన' సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

మిధానిలో..

హైదరాబాద్‌లోని మిశ్ర ధాతు నిగం లిమిటెడ్ (మిధాని)లో ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 31
- **పోస్టులు:** అసిస్టెంట్
- **విభాగాలు:** మెటలర్జీ, వెల్డర్, డ్రైవర్
- **ఎంపిక:** రాతపరీక్ష, ట్రేడ్ టెస్ట్ ద్వారా
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://midhani-india.in

పవర్‌గ్రిడ్‌లో....

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 117
- **పోస్టులు:** ట్రెయినీ ఇంజినీర్
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, మెకానికల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 6
- **వెబ్‌సైట్:** www.powergird.in

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు....

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 200
- **పోస్టులు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (స్పెషలిస్టులు, జనరలిస్టులు)
- **విభాగాలు:** రిస్క్ మేనేజ్‌మెంట్, లీగల్ డేటా అనలిటిక్స్, ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 5
- **వెబ్‌సైట్:** https://uiic.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

తెలంగాణ ఉద్యమ చరిత్ర

'ది రాజ్ గోండ్స్ ఆఫ్ ఆదిలాబాద్'ను ఎవరు రచించారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

1. ఎస్ఆర్‌సీ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి చేసిన సిఫారసులను గుర్తించండి.
1) తెలంగాణపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది
2) తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని తెలియజేసింది
3) తెలంగాణ ఏర్పాటుపై ఎటువంటి సిఫారసు చేయలేదు
4) తెలంగాణను తిరస్కరించింది

2. చిన్న, పెద్ద రాష్ట్రాల ఏర్పాటుకు అంబేద్కర్ సూచించిన మూడు నిర్ణయాంశాలు?
1) భాష, ప్రాంతం, పోలీసులు
2) జనాభా, భౌగోళిక, విస్తీర్ణం, ఆర్థిక స్వావలంబన
3) జనాభా, భాష, ఆర్థిక సామర్థ్యం
4) భాష, ప్రాంతం, సహజ వనరులు

3. పెద్దమనుషుల ఒప్పందానికి సంబంధించి కింది వాక్యాల్లో సరికానిది ఏది?
1) తెలంగాణ సమగ్ర అభివృద్ధి పర్యవేక్షణకు తెలంగాణ ప్రాంతీయ కమిటీ నియమించాలి
2) తెలంగాణలో ఉద్యోగాల కోసం ముల్కీరూల్‌ను అనుసరించాలి
3) మంత్రుల్లో 60 శాతం ఆంధ్ర నుంచి 40 శాతం తెలంగాణ నుంచి ఉండాలి
4) తెలంగాణలో భూములు అమ్మడం, కొనడం రాష్ట్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరగాలి

4. కింది వాక్యాల్లో సరికానిది గుర్తించండి.
1) పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం రాష్ట్ర క్యాబినెట్‌లో రెండు ప్రాంతాలకు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల వారికి మంత్రి పదవులు 50:50 నిష్పత్తిలో ఉండాలి
2) 1953లో భారత ప్రభుత్వం జస్టిస్ ఫజల్ అలీ నేతృత్వంలో రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌ను నియమించింది
3) పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం భవిష్యత్తులో జరగబోయే నియామకాలు జనాభా ప్రాతిపదికనే జరుగుతాయి
4) జీవో నెంబర్ 610ను విడుదల చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వుల అమల్లో జరుగుతున్న పొరపాట్లను సరిదిద్ది తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను నివారించే నిమిత్తం

5. 1955, సెప్టెంబర్ 30న సమర్పించిన ఎస్ఆర్‌సీ నివేదికకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. ఆంధ్ర అసెంబ్లీ సాధారణ మెజారిటీతో విశాలాంధ్రపై నిర్ణయం తీసుకోవచ్చు
బి. హైదరాబాద్ రాష్ట్రాన్ని భాష ఆధారంగా విభజించాలి
సి. 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పాటు చేయాలి
డి. మరాఠా ప్రాంతాలను బొంబాయిలో, కన్నడ ప్రాంతాలను మైసూర్‌లో విలీనం చేయాలి
1) ఎ, బి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

6. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల ఆవిర్భావానికి గల కారణాలను గుర్తించండి.
ఎ. సామాజిక సాంస్కృతిక భాషా పరమైన వివక్షలు
బి. అభివృద్ధి నిధుల కేటాయింపు విషయంలో ప్రాంతాల మధ్య తేడాలు
సి. ఉద్యోగ అవకాశాల్లో కనిపించే ప్రాంతీయ వివక్షలు
డి. ఇతర అన్ని విషయాల్లో ఒక ప్రాంతం వారిపై మరో ప్రాంతం వారి ఆధిపత్యం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

7. కింది వాటిని జతపరచండి.

ఎ. మొదటి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ నియామకం	1. 1949
బి. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ స్థాపన	2. 1950
సి. జాగిర్‌దారి వ్యవస్థ రద్దు	3. 1953
డి. రక్షిత కౌలుదార్ల హక్కుల చట్టం అమలు	4. 1938

1) ఎ-3, బి-4, సి-1, డి-2 2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-4, డి-1 4) ఎ-4, బి-3, సి-2, డి-1

8. 'నక్సలైట్ ఉద్యమం వెలుగునీడలు' పుస్తక రచయిత ఎవరు?
1) అక్కిరాజు హరగోపాల్
2) హరగోపాల్
3) కే బాలగోపాల్
4) గద్దర్

9. తెలంగాణలో కింది జాల్లాల్లో గిరిజన జాతులను గుర్తించండి.
ఎ. ఆదిలాబాద్ 1. చెంచు
బి. ములుగు 2. గోండు
సి. నాగర్ కర్నూల్ 3. కొండరెడ్లు
డి. భద్రాద్రి కొత్తగూడెం 4. కోయ
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

10. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. తెలంగాణలో తొలి గిరిజన పోరాటం 1857లో రాజ్‌గోండ్ నాయకత్వంలో ప్రారంభమైంది
బి. ఈ గిరిజన పోరాటాన్ని సేనాని కల్నల్ రాబర్ట్ పూర్తిగా అణిచివేశాడు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి సరికాదు

11. ప్రముఖ నక్సలైట్ గ్రూపులు వాటి స్థాపకులను జతపరచండి.
ఎ. కమ్యూనిస్ట్ రెవల్యూషనరీస్ ఆఫ్ ఇండియా 1. చండ్ర పుల్లారెడ్డి
బి. ప్రొవిజినల్ సెంట్రల్ కమిటీ 2. కూర రాజన్న
సి. న్యూ డెమోక్రసీ 3. తరిమెల నాగిరెడ్డి
డి. జనశక్తి 4. పైలా వాసుదేవరావు
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-3, బి-1, సి-4, డి-2

12. పీపుల్స్ వార్ మావోయిస్ట్ పార్టీలకు చెందిన నిషేధిత పత్రికలను గుర్తించండి.
ఎ. సూర్యోదయం బి. ప్రభాత్
సి. పీపుల్స్ మ్యాగజైన్
డి. క్రాంతి
1) ఎ, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

13. రైతాంగ పోరాటంలో కీలక ఘట్టంగా పరిగణించే జగిత్యాల జైత్రయాత్ర జరిగిన రోజును గుర్తించండి.
1) 1978, అక్టోబర్ 9
2) 1978, సెప్టెంబర్ 9
3) 1978, నవంబర్ 9
4) 1978, ఆగస్టు 9

14. గిరిజన సమస్యలపై అధ్యయనం చేయడానికి కింది వారిలో నిజాం ఎవరి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసింది?
1) బూర్గుల రామకృష్ణారావు
2) హైమన్ డార్ఫ్
3) లాయక్ అలీ
4) అఘోరనాథ్ చటోపాధ్యాయ

15. నక్సలైట్ ఉద్యమానికి సహకరించిన పత్రికలను వాటి వ్యవస్థాపకులను జతపరచండి.
ఎ. ఆలోచన 1. డెమోక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్
బి. జనశక్తి 2. తరిమెల నాగరెడ్డి
సి. జీవనాడి 3. దేవులపల్లి వెంకటేశ్వరరావు
డి. వడిసెల 4. వి. ప్రకాశ్
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-2, బి-3, సి-1, డి-4

16. కుమ్రం భీం తిరుగుబాటుకు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.
ఎ. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సంకేపల్లిలో జన్మించాడు
బి. రాజుగోండ్ స్ఫూర్తితో గిరిజనులపై జరిగే అకృత్యాలను ఎదిరించాడు
సి. కుమ్రం భీం తిరుగుబాటు దశాబ్ద కాలం కొనసాగింది
డి. 1940లో అబ్దుల్ సత్తార్ అనే తాలూకాదార్ కుమ్రం భీంను చంపించాడు
1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

17. 1/70 చట్టానికి సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. ఈ చట్టాన్ని 1970లో రూపొందించారు
బి. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరులు భూమిని కొనడం నిషేధం
సి. షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న గిరిజనేతరుల భూములను ప్రభుత్వానికి, గిరిజనులకు మాత్రమే అమ్మాలి
డి. షెడ్యూల్డ్ ఏరియాలో ఉండే గిరిజనేతరులు తమ భూములకు సంబంధించి తగిన ఆధారాలు చూపించాలి
1) ఎ, బి, డి 2) బి, సి, డి
3) ఎ, సి, బి 4) పైవన్నీ సరైనవే

18. హైమన్ డార్ఫ్ రచన కానిది?
1) ది రాజ్ గోండ్స్ ఆఫ్ ఆదిలాబాద్
2) ది చెంచూస్
3) ట్రైబల్ హైదరాబాద్
4) ట్రైబల్ ఇండియా

19. కుమ్రం భీం ఏర్పాటు చేసిన గోండ్వానా రాజ్యంలో లేని గ్రామాన్ని గుర్తించండి.
1) జోడేఘాట్ 2) సంకేపల్లి
3) బాబేఝరి 4) నర్సాపూర్

20. ఏ జాతరలో ప్రతిసారి గిరిజన దర్బార్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది?
1) సంత్ సేవాలాల్ జయంతి
2) సమ్మక్క సారక్క జాతర
3) నాగోబా జాతర
4) నాంచారమ్మ జాతర

21. కింది వారిలో మెస్రం తెగ ఏ ఆదివాసీ సమూహంలో ఉంది?
1) గోండులు 2) కొండరెండ్లు
3) కోయలు 4) చెంచులు

22. కింది ముఖ్యమైన సంఘటనలు వాటి తేదీలను జతపరచండి.
ఎ. ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్ 1. 1973, సెప్టెంబర్ 21
బి. ఐదు సూత్రాల పథకం 2. 1975, అక్టోబర్ 18
సి. ఆరు సూత్రాల పథకం 3. 1969, ఏప్రిల్ 11
డి. అష్ట సూత్రాల పథకం 4. 1972, నవంబర్ 27
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

23. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో మల్లికార్జున 24 రోజులు సికింద్రాబాద్‌లో నిరాహార దీక్ష చేపట్టారు
బి. కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్‌లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని పోటు కృష్ణమూర్తి పాల్వంచలో 14 రోజుల పాటు నిరాహార దీక్ష చేశాడు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

24. గిర్‌గ్లాని కమిటీ నివేదికకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. ఉద్యోగాల నియామకాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఈ నివేదిక తేల్చింది
బి. రాష్ట్రపతి ఉత్తర్వులు, జీవో 610 అమలుకు సభ సంఘం ఏర్పాటు సూచించింది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి సరికావు

25. జస్టిస్ కైలాస్ నాథ్ వాంఛూ కమిటీ గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. ముల్కీ నియమాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కేంద్రం ఈ కమిటీని నియమించింది
బి. ఉద్యోగాల భర్తీని వికేంద్రీకరించాలని ఈ కమిటీ సూచించింది
సి. ప్రాథమిక హక్కులను సవరించాలని ఈ కమిటీ అభిప్రాయపడింది
డి. కైలాసనాథ్ వాంఛూతో పాటు ఎంసీ సెతల్వాడ్, నిరన్‌డీ ఈ కమిటీ సభ్యులు
1) ఎ, బి, సి 2) ఎ, డి
3) బి, సి, డి 4) ఎ, బి, డి

26. తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో ఏ రోజును తెలంగాణ కోరికల దినోత్సవంగా నిర్వహించారు?
1) 1969, మే 1
2) 1969, మే 6
3) 1969, ఏప్రిల్ 15
4) 1969, ఏప్రిల్ 22

27. 1969లో కేటీపీఎస్ ఉద్యోగాలు తొలగింపునకు సంబంధించి కేసును విచారించిన హైకోర్టు న్యాయమూర్తులు ?
ఎ. జస్టిస్ కోకా సుబ్బారావు
బి. జస్టిస్ అల్లాడి కుప్పు స్వామి
సి. ఆవుల సాంబశివరావు
డి. జస్టిస్ పింగళి జగన్‌మోహన్ రెడ్డి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి

జవాబులు

1.2	2.2	3.4	4.1	5.2
6.4	7.1	8.3	9.2	10.3
11.4	12.3	13.2	14.2	15.3
16.1	17.4	18.4	19.2	20